పల్లవి: పగటి పూట చంద్ర బింబం అగుపించెను - ఏదీ ఏదీ అందమైన నీ మోమే అది గాకింకేది

కానరాని మన్మదుడేమో కనిపించెను - ఏడీ ఏడీ ఎదుట నున్న నీవేలే ఇంకా ఎవరోయి

॥పగటి పూట చంద్ర బింబం అగుపించెను - ఏదీ ఏదీ అందమైన నీ మోమే అది గాకింకేది॥

చరణం: వన్నె వన్నె తారలెన్నో కన్ను గీటి రమ్మన్నాయి -

ఏవి ఏవి అవి నీ సిగలోనే ఉన్నాయి పదును పదును బాణాలేవో యెదను నాటుకుంటున్నాయి -

ఏవి ఏవి అవి నీ ఓర చూపులేనోయి

॥పగటి పూట చంద్ర బింబం అగుపించెను - ఏదీ ఏదీ అందమైన నీ మోమే అది గాకింకేది॥

చరణం: ఇంత చిన్న కనుపాపలలో ఎలా నీవు దాగున్నావు

ఇంత లేత వయసున నీవు ఎంత హొయలు కురిపించావు -

ఏమో ఏమో ఇరువురి మనసులు ఒకటైతే ఇంతే ఇంతేనేమో

॥కానరాని మన్మదుడేమో కనిపించెను - ఏడీ ఏడీ ఎదుట నున్న నీవేలే ఇంకా ఎవరోయి॥

www.teluguIyrics.org



Contributed By: Prabhudas Musalikuppa